


## దత్తగిరి ఆశ్రమంలో మాజీ మంత్రి పూజలు


ఆశ్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్‌కు జ్ఞాపికను అందచేస్తున్న పీఠాధిపతి

**ఝరాసంగం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** కులమతాలకు అతీతంగా ఉచితంగా వేదం అందించడం అభినం దనీయమని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం బర్దీపూర్‌లోని దత్తగిరా ఆశ్రమంలో మాజీ మంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమానికి చేరుకుని మాజీ మంత్రిని ఆశ్రమ మర్యాదలతో మంగళవాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలకు ప్రత్యే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమంలో పూజలు నిర్వహించిన మాజీ మంత్రికి ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు) జ్ఞాపికను అందించి అశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు.

## ఆవాలతో పింగళి వెంకయ్య చిత్రం



ఆవాలతో చిత్రించిన పింగళి వెంకయ్య చిత్రంతో రామరాజు

**గజ్వేల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 145వ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర స్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు బుధవారం ఆవాలతో ఆయన చిత్రాన్ని అద్భుతం గా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ జిల్లా పెనుమర్రు గ్రామంలో 1878 ఆగస్టు 2న జన్మించిన పింగళి వెంకయ్య మన జాతీయ పాతాకాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు.


కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న భారతీనగర్ కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

## పెన్షన్‌ల మంజూరుకు కలెక్టర్‌కు వినతి

**రామచంద్రాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** బిహెచ్‌ఈఎల్ పదవీ విరమణ పొందిన నాన్ పెన్షన్ ఉద్యోగులకు ఆసర పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలని భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఫెన్సింగ్ ఏరియాలో ఎంఎంటిఎస్ విస్తర్ణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయాలని కలెక్టర్ దృష్టికి తెచ్చామన్నారు. బిహెచ్‌ఈఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు ఆసరా పెన్షన్‌ల కొరకు డిఆర్‌డిఎ నుంచి అధికారిని నియమించి అర్హులైన వారికి పెన్షన్‌లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామి చేశారన్నారు. అర్హులైన వారికి డబుల్ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శరత్ హామి చేశారన్నారు. కార్యక్రమంలో ఎల్‌ఐజి కాలనీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టరన పాటి సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, కొండల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా శ్రీనివాస్‌రావు


సీపీ శ్వేతను కలిసి పూలమొక్కను అందిస్తున్న నూతన అడిషన్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా అందె శ్రీనివాస్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా పని చేసిన సందెపొగు మహేందర్ బదిలీపై మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీగా బదిలీపై వెళ్లారు. సిద్దిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా అందె శ్రీనివాస్‌రావు బాధ్యతలు స్వీకరించి మర్యాదపూర్వకంగా సీపీ కార్యాలయంలో సీపీ శ్వేతను కలిసి పూలమొక్కను అందించారు. అలాగే శాంతిభద్రతల అడిషనల్ డీసీపీగా ఎస్.మల్లారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సీపీ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు.

### మహేందర్‌కు ఘనంగా అత్మీయ వీడ్కోలు

కాగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ బదిలీపై మెదక్ అడిషనల్ ఎస్పీగా వెళ్ళడంతో పోలీసు కన్వెన్షన్ సెంటర్‌లో అత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సీపీ శ్వేత పోలీసు అధికారులతో కలిసి మహేందర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోష్, సురేందర్‌రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, రవీందర్‌రాజు, రఘుపతిరెడ్డి, యాదమ్మ, జమీల్ అలీ, మహమ్మద్ అబ్దుల్ అజాద్, మహమ్మద్ ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో కారెక్కిన కాంగ్రెస్ నేతలు


మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి, న్యాల్‌కల్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో కారెక్కినట్లు బిఆర్‌ఎస్ నేత వైనరోత్తం పేర్కొన్నారు. బుధవారం హైద్రాబాద్‌లోని మంత్రి నివా సంలో మొగుడంపల్లి మండలం జాడీమల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎంపిటిసి సభ్యులు శిరీష భరత్‌రెడ్డి, నాయ కులు జగన్నాథ్‌రెడ్డి, ఎజాజ్, న్యాల్‌కల్ మండలంలోని రాం తీర్థం గ్రామానికి చెందిన ఇంచార్జి సర్పంచ్ చెంద్రమ్మ, నాయ కులు విజయ్, ఉప సర్పంచ్ నిఖిల్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలులు బిఆర్ ఎస్‌లో చేరగా మంత్రి హరీష్‌రావు పార్టీ ఖండువాలు కప్పి పార్టీ లోకి స్వాగతించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఎస్‌ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, నాయకులు సయ్యద్ మసూద్ హు స్సేన్ తదితరులు ఉన్నారు.

## ఎమ్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సాయం

**రామాయంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజింగ్ చైర్మన్ డా.. మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో పూరి గుడిసెల్లో నివసిస్తూ వర్షాల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఎమ్‌ఎస్‌ఎస్‌వో ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లను అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు గ్రామ ప్రజలు రోహిత్‌రావు చేస్తున్న సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ఎమ్‌ఎస్‌ఎస్‌వో సభ్యులు కమ్మరి రమేష్‌చారి, మైలారం బాబు, కట్టబాబు, గడిల వినోద్, గొల్ల నరేష్, బాబు, కళ్యాణ్, భాను, శ్రీకాంత్, బాబు, కమల్, సందీప్, శ్రీధర్, శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.


టార్పాలిన్‌లు అందిస్తున్న ఎమ్‌ఎస్‌ఎస్‌వో సభ్యులు

# సింగూరు ప్రాజెక్టుకు పర్యాటక శోభ

**పర్యాటకుల సందడి**
**రుచికరమైన వెజ్, నాజ్‌వెజ్ వంటకాలు**
**పరిసరాల్లో పర్యాటకులకు సకల సౌకర్యాలు**


సింగూరు ప్రాజెక్టు దృశ్యం

**పుల్కల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రసిద్ది గాంచిన యం బాగారెడ్డి సింగూరు డ్యాం పర్యాటక శోభను సంతరించుకుంది. వర్షాలు కురుస్తుండటంతో ప్రాజెక్టులోకి వర్షపు నీరు వచ్చి చేరుతుండటంతో పర్యాటకుల సందడి మొదలయింది. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పరిసర ప్రాంతాలు అహ్లాదకరమైన వాతావరణం ఈ ప్రాజెక్టుకు సొంతమైందని చెప్పవచ్చు. ప్రాజెక్టు అందాలను చూసేందుకు పట్టణ, నగర, గ్రామీణల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి అనునిత్యం వస్తూ ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలోకి ప్రాజెక్టులోకి నీరు రావడం, గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలే సందర్భాలలో పర్యాటకులతో ప్రాజెక్టు పరిసరాలు సందడిగా మారుతాయి. పర్యాటకుల తాకిడితో హోటళ్లు, కూల్‌డ్రింక్ దుకాణాలు, చేపల అమ్మకాలు వ్యాపారాలు జోరుగా సాగుతుంటాయి. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేయడంతో సమీపంలో పార్కు ఇతరాత్ర వాటిని నిర్మించారు. ప్రాజెక్టులో బోటింగ్ చేసేందుకు ప్రత్యేకమైన బోట్లను ఏర్పాటు చేశారు, కాని ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండటంతో తాత్కాలికంగా బోటింగ్‌ను నిలిపేయడంతో పాటు డ్యాంపైకి పర్యాటకులను ఎవరిని అనుమతించడం లేదు.

### ప్రాజెక్టు చరిత్ర...

జంట నగరాల దాహార్తిని తీర్చేందుకు 1979లో నిర్మాణం పనులు ప్రారంభించి దశాద్ద కాలంలో నిర్మాణం పనులు పూర్తిచేసి 1989లో పూర్తి చేసి ప్రాజెక్టును వినియోగంలోకి తెచ్చారు. ప్రాజెక్టు సామర్థ్యం 29.917 టిఎంసిలు కాగా ఎతఉ్తు 33మీటర్లు, పొడవు 7520 మీటర్లు, 17 గేట్లను ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు ద్వార జల విద్యుత్ కేంద్రం నుంచి సుమారుగా 15వెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. ప్రస్తుతం జలాశయంలో 1 వేయి వరకు మొసళ్లు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

### 40వేల ఎకరాలకు సాగు నీరు

సింగూరు ప్రాజెక్టు నుంచి అందోల్ నియోజకవర్గంలోని మండలాలకు సాగు నీరు అందించేందుకు కాల్వల నిర్మాణం పనులను చేపట్టింది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 89.99 కోట్ల రూపాయలను మంజూరు చేసి ఎడమ, కుడి కాలువలను నిర్మాణం పనులను 2014లో పూర్తి చేసి ట్రయల్ రన్ ద్వారా చెరువులోకి సింగూరు నీటిని తరలించింది. అప్పటి నుంచి కాలువల ద్వారా నీటిని తరలించి ఆయా చెరువుల కింద సుమారుగా 40వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తూ రైతులకు అండగా ప్రాజెక్టు నిలుస్తోంది.


వసంతైన వంటకాలు సిద్ధంగా ఉన్న దృశ్యం

### రుచికరమైన భోజనం

సింగూరు ప్రాజెక్టు వద్ద పర్యాటకుల కోసం రుచికరమైన వంటకాలు అందుబాటులో ఉంటాయి. పర్యాటకులకు ఇష్టమైన వెజ్, నాన్‌వెజ్ వంటకాలు భోజనానికి సిద్దంగా ఉంటాయి. నాన్‌వెజ్‌లో నాటుకోడి, చికెన్ మటన్, రొయ్యలతో పాటు అనేక రకాలైన చేపల వంటకాలు, ఫ్రైలు, శాఖాహారంలో పిండి వంటకాలతో పాటు ఆలు, పన్నీరులతో రకరకాల వంటకాలు సిద్దంగా ఉంటాయి. చేపలను అప్పటికప్పుడు వండి పర్యాటకులకు అందించడం ఇక్కడ ప్రత్యేకమని చెప్పవచ్చు. వంటకాల ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో ఉంటాయి. అంతే కాకుండా మద్యం ప్రియులకు ప్రాజెక్టు సమీపంలోని మండల కేంద్రమైన పుల్కల్‌లో వైన్స్ దుకాణాలు ఉన్నాయి. ప్రాజెక్టు వద్ద సైతం అధిక ధరక లు మద్యం అందుబాటులో ఉంటుంది.

### వసతి సౌకర్యం

ప్రాజెక్టును తిలకించేందుకు వచ్చిన పర్యాటకులకు సింగూర వద్ద బస చేసేందుకు సదుపాయాలు ఉన్నాయి. ప్రాజెక్టు సమీపంలోని హరిత రెస్టాంరెంట్, హోటల్ ఉంది. ఇందులో ఉండే వారికి ప్రత్యేకమైన గదులు (ఏసి గది 2వేలు, నాన్ ఏసి 1500వందలు చెల్లిస్తే) 24గంటల పాటు ఉండేందుకు అవకాశం ఉంటఉంది. హోటల్‌లో ఉండే వారు తినేందుకు అవసరమైన భోజనాన్ని (వెజ్, నాన్‌వెజ్) ఆర్డర్ ఇస్తే సిద్ధం చేస్తారు. భోజనానికి పర్యాటకులు అధనంగా డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

### ప్రాజెక్టుకు ఇలా చేరుకోవచ్చు

సింగూరు ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా ప్రసిద్దిగాంచింది. వర్షాకాలంలో ప్రాజెక్టును చూసేందుకు పర్యాటకులు నగరాలు, పట్టణ ప్రాంతాల నుంచి వస్తూ ఉంటారు. హైద్రాబాద్ నుంచి వచ్చే వారు పటాన్‌చెరు, మామిడి పల్లి చౌరస్తా నుంచి 161 జాతీయ రహదారి మీదుగా న్యూ వొన్నపురం టోల్ గేట్ దాటి ఎడమవైపున వచ్చే ఆర్‌అండ్‌బి సర్వీస్ రోడ్డు మీదుగా సుమారు 30 కిలో మీటర్ల వరకు ప్రయాణిస్తే సింగూరు ప్రాజెక్టుకు చేరుకోవచ్చు. మెదక్ నుంచి వచ్చే వారు జోగిపేట, సంగుపేట్, పుల్కల్ మీదుగా సింగూరు ప్రాజెక్టుకు చేరుకోవచ్చు.


మాట్లాడుతున్న రాష్ట్ర స్థాయి పరిశీలకులు విశాల్ స్వరూప్

## విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరుచుదాం

### రాష్ట్ర స్థాయి పరిశీలకులు విశాల్ స్వరూప్

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు2 ప్రభాతవార్త:** పాఠశాల విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టడంలో భాగంగా గత ఏడాది క్రితం తెలంగాణ రాష్ట్ర మంతట మండల స్థాయిలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాలను ఈ విద్యా సంవత్సరంలో కూడా కొనసాగించడం జరుగుతుందని రాష్ట్ర స్థాయి పరిశీలకులు విశాల్ స్వరూప్ అన్నారు. దీనిని ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంచే విధంగా బోధన అభ్యసన ప్రణాళికలను, అభ్యసన పుస్తకాలను ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి అందించడం జరిగిందని, వీటన్నింటీన పాఠశాలల్లో ఉపయోగించడంతో విద్యా వ్యవస్థ గొప్ప స్థానాన్ని పొందుతుందని ఈ శిక్షణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల విద్యాశాఖాధికారి నీలకంఠం, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ వరప్రసాద్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేఖ, న్యూ హైస్కూల్ హెచ్ఎం భాగ్యలక్ష్మి, రిసోర్‌నఠన పర్సన్‌లు షాకీర్ అలీ, కవిత, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తళిత బంధు పథకం ఎంపికలో అవకతవకలు

### ఎంపిడివో కార్యాలయం వద్ద దళితుల ఆందోళన


ఎంపిడివో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న దళితులు

**అల్లాదుర్గం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండల ఎంపిడివో కార్యాలయం ఎదుట ముప్పారం గ్రామానికి చెందిన దళితులు బుధవారం ఆందోళన చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకంలో ముప్పారం గ్రామంలో నాలుగు కుటుంబాలకు మాత్రమే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 40 కుటుంబాలకుపైగా దళిత కుటుంబాలుండగా కేవలం నలుగురికే కేటాయించడంతో మరి కొందరు ఆగ్రహానికి గురయ్యారు. అందరూ రోజువారీ కూలితో జీవనం కొనసాగిస్తున్న వారమేనని, ప్రభుత్వం దళిత బంధు కొందరికే కేటాయించడంతో మిగతా వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డామని సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి తాము ఆర్థికంగా నష్టపోయిన మమ్మల్ని కాదని వేరే వాళ్లకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దళిత బంధు గ్రామంలోని కొం దరికి కాకుండా అందరికీ కేటాయించాలని లేకుంటే మా గ్రామానికి దళిత బంధు వద్దని ఎంపి డివోకు వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ప్రతి గ్రామంలో ఇదే తరహా దళిత బంధు పోరు కొనసాగుతుందన్నారు.


నారాయణకు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులుగా తట్టు నారాయణ

**జహీరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ మండల అధ్యక్షులుగా మండలంలోని ఆనెగుంట గ్రామానికి చెందిన తట్టు నారాయణ కురుమను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానం చేశారు. తట్టు నారాయణకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు నియామక పత్రాన్ని అందించి పార్టీ నాయకులతో కలిసి శాలువా కప్పి సత్కరించారు. పార్టీ అభ్యున్నతికి తన వంత కృషి చేస్తానని తట్టు నారాయణ పేర్కొన్నారు. ఇంత వరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులుగా ఉన్న హుగ్గెల్లి రాములును పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో తట్టు నారాయణను మండల అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ వచ్చే శాసన సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీకి సేవలందించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెంటారెడ్డి, విజయ్‌కుమార్, గుండప్ప, గోవర్ధన్‌రెడ్డి, ఢిల్లీ వసంత్, మాణెమ్మ, దాసరి మచ్చేందర్, తాజోద్దిన్, సయ్యద్ మోహియోద్దిన్, మహ్మద్ పర్వేజ్, రాజు, హారు రాథోడ్, కరణ్, అబ్రహిం, మాణిక్‌రెడ్డి, చందర్‌రాజు, రాములు, ఇస్మాయిల్, శంకరయ్య, బస్వరాజ్, మోహన్‌రెడ్డి, ఇబ్రాయిల్ బాబి, జనార్ధన్, డేవిడ్, శ్రీనివాస్, చిన్న, వాహిద్ అలీ, ఆనందం, రవి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కార్యక్రమానికి చక్కటి స్పందన

### -తరలివచ్చిన జనం.. సమస్యలు పరిష్కారం



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఆగస్టు2 ప్రభాతవార్త:** ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ జన హృదయ నాయకురాలుగా నియోజకవర్గ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నారు. బుధవారం మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీ కోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పింఛన్లు, ఇండ్ల మంజూరు, రెవెన్యూ తదితర సమస్యలను విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ లావణ్యారెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్ సమీయోద్దీన్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఐవోసి భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## మోడల్ పాఠశాలలో స్ట్రాంగ్‌రూం, ఐవోసి భవనాలను పరిశీలించిన కలెక్టర్

**హుస్నాబాద్, ఆగస్టు2, ప్రభాతవార్త :** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హుస్నాబాద్ పట్టణంలోని మోడల్‌స్కూల్‌లో ఈవిఎంలను భద్రపరిచే స్ట్రాంగ్‌రూంతో పాటు పట్టణంలోని సమీకృతభవనాల నిర్మాణాలను బుధవారం ఆకస్మికంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మోడల్ పాఠశాల సిబ్బందికి తగన సూచనలు చేస్తూ పరిసరాల్లోని పిచ్చిమొక్కలను తొలగించడం, పాఠశాలకు వచ్చేలా రహదారిని పక్రమంగా తీర్చిదిద్దేలా మరమ్మత్తులను చేయించాలని సూచించారు. పరిసరాలు మొత్తం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ రెవెన్యూడివిజనల్ అధికారి బెన్‌షాలోమ్, హుస్నాబాద్ తహసీల్దార్ బియాన్‌ఉన్నీసాబేగం, డిప్యూట్ తహసీల్దార్ సతీష్, హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, హుస్నాబాద్‌సిఐ ఎర్రల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల గురుకుల పాఠశాలలో కండ్ల కలక కళకలం

### 70 మంది విద్యార్థులకు వైరస్


విద్యార్థులకు సూచనలిస్తున్న డాక్టర్లు, హాస్టల్ సిబ్బంది

**చేర్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ మధ్య కొన్ని చోట్ల కండ్ల కలక అనే వైరస్ కళకలం రేపుతోందన్న వార్తలు సోషల్ మీడీయాలో వింటూనే ఉన్నా ఈ నేపథ్యంలో స్థానికంగా కూడా ఆ వైరస్ పట్టణంలో కూడా పాకేసింది. చేర్యాల గురుకుల పాఠశాలలో బుధవారం సమారు 70మంది విద్యార్థులకు కండ్ల కలక సోకినట్లు సమాచారం. హాస్టల్‌లోని విద్యార్థులకు కలక సోకడంతో అప్రమత్తమైన హాస్టల్ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు వైద్యులు చికిత్సప్రారంభించారు. అదే విధంగా మిగిలిన విద్యార్థులకు కలక సోకకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు. హాస్టల్ సిబ్బంది, వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులకు కండ్ల కలక సోకడంతో తక్షణ వైద్య సేవలు ప్రారంభించడంతో క్షేమంగానే ఉన్నారని తెలిపారు.

## జిల్లాలోని వివిధ మండలాలకు తహశీల్దార్ల కేటాయింపు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని వివిధ మండలాలకు తహశీల్దార్లును కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోహెడ మండల తహశీల్దార్‌గా కొక్కుల సురేఖ, తొగుట గూడూరి శ్రీనివాస్‌రావు, దుబ్బాకకు జింక జయంత్, బెజ్జంకి నల్ల వెంకటరెడ్డి, మద్దూరు సి.హెచ్. శ్రీనివాస్, మర్కూక్ చంద్రశేఖర్‌రావు, చేర్యాల హరికృష్ణ, హుస్నాబాద్ రవీందర్‌రెడ్డి, నంగునూర్ అనిల్‌కుమార్, మిరుదొడ్డి గోవర్ధన్, సిద్దిపేట అర్బన్ దిలీప్‌నాయక్, సిద్దిపేట రూరల్ సలీం మియా, నారాయణరావుపేట మండలానికి అదనపు బాధ్యతలు సలీం మియాకు అప్పగించారు. గజ్వేల్ అర్డీఓ కార్యాలయం ఏఓగా శేఖ్ అరీఫా, హుస్నాబాద్ అర్డీఓ కార్యాయలం ఏఓగా అహ్మద్‌ఖాన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా రామేశ్వర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మెదక్ జిల్లా కేంద్రం పేరు కూడా సిద్దిపేట అని మార్చేస్తారేమో?

### తెలంగాణ పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ

**మెదక్, ఆగస్టు2 ప్రభాతవార్త:** మెదక్ స్థానిక ప్రజలు మేల్కొనకపోతే జిల్లా పేరు కూడా సిద్ధిపేటగా మార్చేస్తారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. మెదక్ నుండి డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని సిద్ధిపేటకు తరలించడం మంత్రి హరీష్‌రావు కుట్ర ఫలితమేనని అన్నారు. మెదక్ ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి పరిపాలనపై పట్టు లేకపోవడంతో హరీష్‌రావు ఆధిపత్యం పెరిగిందన్నారు. మెదక్ నుండి సిద్ధిపేటకు అనేక కార్యాలయాలు ఇప్పటికే తరలించారని, తాజాగా డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని కూడా తరలించడం పూర్తిగా అన్యాయం అన్నారు. ఎమ్మెల్యే చేతగానితనం మెదక్ ప్రజలకు శాపంగా మారిందన్నారు.


మాట్లాడుతున్న తెలంగాణ పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ


మాట్లాడుతున్న మ్యాడం బాలక్రిష్ణ

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**టిపిసిసి కార్యదర్శి మ్యాడం బాలకృష్ణ**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** పంట నష్టపోయిన రైతు లను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని టీపీసీసీ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ ఆరోపించారు. బుధవారం ఆయన చిన్నశంకరంపేటలో నిర్వహించిన స్థానిక పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు,రైతులకు ఇచ్చిన హామిల అమలులో సిఎం కేసీఆర్ ప్రజలను మోసం చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కనీసం రహదారులను పరిశీలించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చిన్నశంకరంపేట పట్టణం నుండి జంగరాయి, కొర్విపల్లి తండాకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని గతేడాది ఎమ్మెల్యే తెలిపారని, ఏడాది గడిచినప్పటికి పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పదవి వ్యామో హంతోనే ఇతర రాష్ట్రాలలో తిరుగుతున్నారని, ఇక్కడి వారిని పట్టించుకునే వారు లేకరైతులు అల్లాడుతున్నారన్నారు. ముఖ్యమంత్రికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే పంట నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐరెని సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి


మాట్లాడుతున్న మండల నోడల్ అధికారి విశ్వనాథం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 2,ప్రభాతవార్త:** విద్యార్థులు ఆంగ్ల మాధ్యమం లో పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల నోడల్ అధికారి విశ్వనాథం తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలో నిర్వ హించిన ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతిలో మాట్లాడారు. ఉపా ధ్యాయులు ఇంగ్లీష్, గణిత పాఠ్యాంశాలలో మెలుకువలు నేర్చుకోవాల న్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో శిక్షణ తరగతి కో-ఆర్డినేటర్ రాములు, రాజు, శ్రీనివాస్, ప్రమోద్,సీఆర్పి సందిప్, నవిన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ మహమ్మద్ గౌస్‌కు సన్మానం


మహమ్మద్ గౌస్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

**కొల్చారం, ఆగస్టు 2 ప్రభాతవార్త:** నూతన ఎస్ఐగా బుధవారం బాధ్య తలు చేపట్టిన మహమ్మద్ గౌస్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట బీజేపీ అధ్యక్షులు గిరి, బీజేవైఎం అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్లేశం, సెక్రటరీ శ్రీకర్, జనరల్ సెక్రటరీ ప్రభాస్, ప్రవీణ్, విష్ణు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వండి : సర్పంచ్ వసంత

**కందుకూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొత్తూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిదులు అందించి గ్రామాభివృకి సహకారం అందించాలని కోరుతు కొత్తూరు సర్పంచ్ పల్లె వసంత క్రిష్ణాగౌడ్ బుధవారం మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతు హైద్రాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి (765) నుండి గఫూర్‌నగర్ నగ్రామం వరకు రోడ్డు విస్తరణ, గ్రామంలో అంతంగత రోడ్లు ఏర్పాటు, పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్క రించాలని మంత్రి కి విన్నవించారు. ఈ విషయమై మంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించారని సమస్యలతో కూడిన పూర్తియి సమాచారాన్ని లికిత పూర్వకంగా అందించాలని దానిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని చెప్పారని సర్పంచ్ వసంతక్రిష్ణాగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి పల్లెక్రిష్ణగౌడ్ పాల్గొన్నారు.

## పార్టీలో తగాదాల సమస్యను పరిష్కరించండి

**ఆమనగల్లు, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

కల్వకుర్తి బీఆర్ఎస్‌పార్టీలో నెలకొన్న తగాదాలను చొరవ చూపి వాటి పరిష్కారానికి కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్‌పార్టీ ఇంఛార్జ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోరారు. పార్టీలో నెలకొన్న విభేధాలను పరిష్కరించి అందరినీ ఏకతాటిపై తీసుకు రావల్సి న ఆవశ్యకత ఉందని, ఎన్నికల సమయం దగ్గర పడుతుండడం తో విభేధాలు పార్టీకి తీవ్ర నష్టంగా పరిణమించే అవకాశాలు ఉన్నాయని వారు కిష న్‌రెడ్డికి సూచించారు. బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలా లు, పట్టణాల పార్టీ అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ప్రత్యేకం గా కలుసుకున్నారు. వెల్దండ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భూపతిరెడి, ఆమనగల్లు మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, పట్టణ అధ్యక్షుడు పత్యనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, గుమ్మకొండరాజు, మాడ్గుల మండల అధ్యక్షుడు విజేందర్ రెడ్డి, లాలయ్య గౌడ్, శ్రీను, దోనాదులకుమార్, రూపం వెంకట్‌రెడ్డిలతో కూడిన బృందం కిషన్‌రెడ్డిని కలిశారు.

### ప్రజల సమస్యలను పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

**పెద్దేముల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ వర్యా లింగ్యానాయక్‌ను ఏఐటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్‌నాయక్ విన్నవించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అడిషనల్ కలెక్టర్‌ను ఆనంద్‌నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి సంత్‌సేవాలాల్ మహారాజ్ పోటోను అందజేశారు. ఈ సందర్బంగా ఆనంద్‌నాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయాలని అడిషనల్ కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అడిషనల్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో రాథోడ్ కిషన్, వెంకటేష్ రాథోడ్, దేవ్ జి.నాయక్ తదితరులు ఉన్నారు.

## తట్టెపల్లిలో పడకేసిన పారిశుధ్యం

**పెద్దేముల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తట్టెపల్లిలో పారిశుధ్యం పడకేసింది. మురుగు కాలువలు శుభ్రము చేయక మురుగు నీరంతా వీదుల గుండా పారుతు మురికిమయంగా మారుతోంది. ఫలితంగా దోమలు, ఈగలు,పందులు స్వైరవిహారం చేస్తు వీధులన్ని కంపుగా మారుతున్నాయని వార్డు నెంబర్ 1 ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీంతో ఆయా రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. పలుమార్లు సంబందిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండల స్థాయి అధికారులు గ్రామాలలో పర్యవేక్షించాలని నిబంధనలు ఉన్నా వాటిని పెడ చెవిన పెడుతున్నారు. సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపమే కారణంగా గ్రా మంలోని ఆయా వీధులు కంపు కొడుతున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్,ఆగస్టు 02 ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రజల పాలనకు సౌలభ్యం కోసం సీఎం కెసిఆర్ నూతనంగా తండాలను, గ్రామాలను, గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ప్రజలకు పాలన మరింత చేరువ చేశారని వారు తెలిపారు. కడ్తాల్ మండలంలోని గోవిందపల్లి, ఎక్వాయిపల్లి, మద్రిపల్లి, ముద్విన్ గ్రామాలలో గ్రామ పంచాయతీ, యాదవ, గౌడ భవన నిర్మాణ పనులు, బిటి, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పనుల కు మండల ప్రజా ప్రతినిధులు, స్థానిక సర్పంచ్‌లతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ ఉద్యమం చేసి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టించి తెలంగాణ సాధించిన మహాపురుషులు కెసిఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజల అవసరాలను తీర్చే ప్రభుత్వం బిఆర్ఎస్ అన్ని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టి గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. రైతన్న సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి రైతుబంధు, రైతుబీమా సకాలంలో ఎరువులు ఉచిత విద్యుత్‌తో పాటు రైతు వేదికలు నిర్మాణం చేపట్టి దేశ చరిత్రలో రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు వికలాంగుల పెన్షన్ అందిస్తూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుకు మనందరం అండగా ఉండాలని వారన్నారు. తాగునీటికి మహిళలకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకం చేపట్టి ఇంటింటికి నీరందిస్తూ కృష్ణ, గోదావరిలను ఏకంచేస్తూ ప్రతి గుంటకు ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి ధ్యేయంగా ప్రగతి కార్యక్రమంలో పల్లెలు పట్టణాలను తలపించే విధంగా ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలతో పాటు గ్రామాలను సర్వ సుందరంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, సర్పంచ్‌లు రవిందర్, సుగుణ సాయిలు, భాగ్యమ్మ జంగయ్యగౌడ్, భారతమ్మ నరసింహగౌడ్, గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు పలకుర్ల ఉమావతి బుగ్గయ్యగౌడ్, లచ్చిరాంనాయక్,నిర్మల కాశినాథ్‌రెడ్డి, ప్రియ రమేష్, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, ఉపసర్పంచ్ ఎల్లగౌడ్, ఇర్షద్, గ్రామ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

# పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదు

**-మేడ్చల్‌ను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే**
**-మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్**


మేడ్చల్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

**మేడ్చల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :**

మేడ్చల్ మున్సిపాలిటిలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్దే తప్ప బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటిలోని పలు వార్డుల్లో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా 8వ వార్డులో వర్షానికి కూలిపోయిన ఇండ్లను బాగు చేసుకోవడానికి గాను బాధితులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వికలాంగులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మేడ్చల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా ప్రస్తుతం చేసిందేమి లేదని అరోపించారు. రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమి లేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి మోసం చేశాడని, డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని, ఇంటింటికో ఉద్యోగం ఎటుపోయిందని ప్రశ్నించారు. మేడ్చల్ మున్సిపాలిటిలో రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కాక మూడేండ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేదని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి చొరవ తీసుకుని బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఫాంహౌజ్ నుండి సీఎం కేసీఆర్ బయటకు వచ్చి రైతులు, పేద ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకోవాలని, మాజీ సీఎం వైఎస్సార్ లాంటి ముఖ్యమంత్రిని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. త్వరలోనె కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి పేద ప్రజల కష్టాలు తీర్చనుందని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నానని, మేడ్చల్ నియోజకవర్గ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనేది పార్టి హైకమాండ్ నిర్ణయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ చాపరాజు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వర్దారెడ్డి, మాజీ సర్పంచ్‌లు నరేందర్, యాదగిరి, ఏ బ్లాక్ అధ్యక్షుడు పోచయ్య, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్, మేడ్చల్ మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పి ఆర్ లక్ష్మణ్, నాయకులు మల్లేష్ గౌడ్, కొండల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజు, సాయి గౌడ్, మాణిక్యారెడ్డి, సుధాకర్, బలరాంరెడ్డి, నాగార్జునరెడ్డి, సాయి, మోహన్, సత్తయ్య, సూరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 2,(ప్రభాతవార్త):**

భారత దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర, చౌదరిగూడ గ్రామాల్లో రైతు వేదికలను ఎమ్మెల్యే ప్రారంబించారు. అలాగె ముష్టిపల్లి, జిల్లెడు గ్రామాల్లో నూతన పంచాయితీ భవణాలకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక అబివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే అందకారం అవుదన్న నాయకులకు నేడు 24గంటల వెలుతురిస్తుంది తెలంగాణ అని అన్నారు. నాడు ఎగతాలి చేసిన వారందందరికి నేటి కేసిఆర్ ప్రభుత్వం చెప్పి పెట్టులా పనులు చేసి చూపిస్తుందని అన్నారు. గ్రామాలను పట్టణాలుగా తీర్చి దిద్దుతున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన పెర్కొన్నారు. గ్రామాలను సుందరంగ యార్చి ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ పరిపాలనను పక్క రాష్ట్రాలు సైతం మెచ్చుకుంటున్నట్లు ఆయన వివరించారు. మహారాష్ట్రలో తెలంగాణ పథకాలు అమలు చేయాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన పెర్కొఅన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్ర వెల్లినప్పుడు అక్కడి ప్రజలు బ్రహ్మారథం పడుతున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎదిర, ఇంద్రానగర్ గ్రామాల్లో వర్షానికి కూలీపోయిన ఇళ్ల బాదితులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ఈట గణెష్, జడ్పిటీసి బంగారు స్వరూప, ఏడిఏ రాజరత్నం, ఎంపిడిఓ మహెష్‌బాబు, డిఈ జిరంజీవులు, ఎఈ గౌతమ్, సర్పంచ్‌లు బాబురావు, బాల్‌రాజు, గోపాల్, హరినాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హాఫీజ్, శ్రీధర్‌రెడ్డి, నాయకులు కొండి యాదయ్య, నర్సింహులు, శేఖర్, కోనేరు నర్సింగరావు, వెంకటేష్, చంద్రబాబు, మోత్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.


ఎదిర గ్రామంలో రైతు వేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్**


ఎస్‌ను సన్మానిస్తున్న మండల బిఆర్ఎస్ నాయకులు

**పెద్దేముల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఎస్ఐ కాశీనాథ్‌ను మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, యంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వెంకటేష్‌చారీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి,సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్ తదితరులు కోరారు. పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కాశీనాథ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు భాధ్యతగా కృషిచేయాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఎస్ఐ కాశీనాథ్‌ను సన్మానించిన వారిలో మండల బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి సి.రంగయ్య, మాజీ వైస్ యంపిపి లక్ష్మన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చంద్రయ్య, గోవర్ధన్, పాష, పాండు నాయక్, శ్రావన్, వెంకట్, హైదర్, శాంతప్ప, రమేష్, చిన్నారెడ్డి,శంకర్, మన్‌సాన్‌పల్లి యంపిటిసి రవి, పెద్దేముల్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, ఉపాధ్యాక్షులు శేఖర్,కార్యదర్శి వెంకట్, సీనియర్ నాయకులు మట్ట శ్రీనివాస్, రాములు, ఎల్లప్ప, రాంచెందర్, రమేష్, వెంకట్, సమృద్ధి, యువనేతలు లక్ష్మన్, అంజి యాదవ్,మాదవ్‌రెడ్డి, గేల్, నర్సిములు, శ్రీను, మల్లేశం, నగేష్, రాము, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుచేసే రైతులకు ప్రభుత్వ రాయితీ

**-ఎడిఎ శంకర్ రాథోడ్,ఎఓ తిప్పేస్వామీ**

**బొంరాస్‌పేట్,ఆగస్టు2,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ రైతువేదికలో ఎడిఎ శంకర్ రాథోడ్ ఎఓ తిప్పేస్వామీ అధ్వర్యంలో ఎఈఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయిల్‌ఫామ్ సాగుచేసే రైతులకు ప్రభుత్వం నుండి రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు.రైతులు ఒక ఎకరా ఆయిల్‌ఫామ్ సాగుచేస్తే ఒక ఎకరాకు 50వేలు,ఎక్కువ సాగుచేస్తే 6లక్షల రాయితీ ఇవ్వడం జరుగుతుందని,12 ఎకరాల వరకు రాయితీ ఉంటుందని వారు తెలిపారు.అలాగే కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు ఆగస్టు 4వ తేది వరకు రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఎఈఓలు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.పంటలను నమోదు చేసుకోవడం ద్వార రైతులు తమ పంటలను అమ్ముకునేందుకు ఇబ్బందులు ఉండవని పంటలు నష్టపోయినప్పుడు ఇబ్బందులు ఉండవన్నారు.ఈ కార్యక్రమంలో ఎఈఓలు మోహినొద్దీన్,శైలజ,స్వాతి,రేణుక,హేమ తదితరులు పోల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఎ శంకర్ రాథోడ్.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు


సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు.

**బొంరాస్‌పేట్,ఆగస్టు2,ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలన అంగన్‌వాడి సిబ్బంది ఘనం నిర్వహించారు.ఈ సందర్బంగా వారుమాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలు నిరహించడం జరుగుతుందని,ప్రతి గర్భిణి కూడా పౌష్టికమైన ఆహరం తీసుకోవాలన్నారు.అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలను పట్టించాలని తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు.తల్లిపాలు తాగించడం వలన పిల్లలకు ఎలాంటి ఆనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, శ్రీను, ఎఎన్ఎం పుష్పలత,అంగన్‌వాడి సిబ్బంది సుజాత,గౌషియాబేగం, ఆశ కార్యకర్తలు నర్సమ్మ,అనురాధ,మహిళలు పాల్గొన్నారు.

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ఆగస్టు 2, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపుతో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ ఖదీర్ ఆధ్వర్యంలో బుధవారం ఫరూఖ్‌నగర్ మండలంలోనని నార్లగడ్డ తండా, గిరాయిగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు ఖదీర్ స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామాల్లో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా అధికార పార్టీ నియంత పాలనను ఎండగడుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు గణేష్ రాథోడ్, గ్రామ అధ్యక్షుడు జగన్, ఆర్.ఎం.పి రవినాయక్, గోపాల్, నరేష్, శంకర్, బలరాం, శ్రీకాంత్, కదర్, రాజేందర్‌రెడ్డి, శేఖర్, దశరథ్, చించోడ్ బాబా, డిప్యూటీ సర్పంచి రమేష్, సమ్మ్య, ఎడ్ల రాజు, రుస్తుం గిరి, లౌడియ సంతోష్, అంజద్, సలావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నశంకరంపేటలో విద్యుత్తు దీపాలను అందిస్తున్న దృశ్యం

## విద్యుత్తు దీపాల బహూకరణ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని రాధా స్టీల్ పరిశ్రమ మేనేజర్ ప్రతాప్ తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడారు. మండల పరిధి చందాపూర్ గ్రామానికి 50 విద్యుత్తు దీపాలను ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ఏ గ్రామంలోనైనా మౌళిక వసతుల కల్పనకు పరిశ్రమ యజమాన్యం ముందుంటుందన్నారు. విద్యుత్తు దీపాలను అందించిన పరిశ్రమ యజమా న్యానికి సర్పంచి రమాదేవి, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, పరిశ్రమ యజమాన్యం పాల్గొన్నారు.

## విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ


విద్యార్థులకు పౌష్టికాహారం బిస్కెట్లను అందిస్తున్న దృశ్యం

**రామాయంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** బుధవారం వివేకానంద ఆవాసంలో రామాయంపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దేమే యాదగిరి విద్యార్థులకు పౌష్టికాహారం లోపం లేకుండా ఉండటానికి బిస్కెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోషణ మంచిగా ఉంటే బలంగా, ధృడంగా ఉంటారని, విద్యను బాగా అభ్యసిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వంగరి కైలాసం కార్యదర్శి ఆవాసం, ఇంచార్జి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**-మండల ఇంచార్జి పశువైద్యాధికారి హరిప్రియ**

**ధారుర్ ఆగస్టు2,ప్రభాతవార్త :**

పశుపెంపకందారులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పకుండా వేయించాలని మండల ఇంచార్జీ పశువైద్యాధికారి సి.హరిప్రియ సూచించారు.మండల పరిధిలోని నాలుగు బృందాలుగా ఏర్పడి రుద్రారం,మైలారం,ధారుర్ స్టేషన్, కేరెల్లీ గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పశువులకు బుధవారం వేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా 763 పశువులకు టీకాలు వేశామన్నారు.సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు.4 నెలలు పైబడిన లేగ దూడలను తప్పకుండా వేయించుకోవాలన్నారు.ఈ అవకాశాన్ని పశుపెంపకం దారులు సద్వినియోగం చేసుకొని తమ పశువులను వ్యాధుల నుంచి రక్షించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణలత,శ్యామ్ రావు యాదవ్,రమేష్,శ్రీనివాస్,అనంతి,పాల్గొన్నారు.

## విద్యార్థులకు బస్‌పాస్ కవర్లు పంపిణీ

**తాండూరు టౌన్ ఆగస్టు2,ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతో బీఆర్ఎస్వీ విభాగం వికారాబాద్ జిల్లా నాయకులు దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 741 మంది విద్యార్థులకు బస్‌పాస్ కవర్లు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ...ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.అందులో భాగంగానే బస్సు పాస్ కవర్లు పంపిణీ చేస్తున్నామన్నారు.విద్యార్థులు బస్‌పాసులను కవర్లలో భద్రపరుచుకోవాలని కోరారు.రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టబోతున్నారని తెలిపారు.బస్సుపాస్ కవర్లు పంపిణీ చేసినందుకు కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి విద్యార్థి సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి**

**కోట్‌పల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీతోనే పలు అభివృద్ధి పనులు సాధ్యం అని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం కోట్‌పల్లి మండలం బీరోల్ గ్రామంలో గ్రామ కమిటీలు నిర్వహించారు. ఈసందర్భం గా అయన మాట్లాడుతూ. పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. పేదల ఇందిరమ్మ ఇల్లు, రైతులకు ఒకేసారి రుణామాఫీ, వంతి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధి చేయలనే ఉద్దేశ్యంతో దేశమంతటా జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం తీసుకరావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలు చేసింది ఏమి లేదని ప్రజలందరు గమనిస్తున్నారన్నారు.గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఖాజాపాషను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, వికారాబాద్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అయూబ్ అన్సారీ, బీసీ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శశి, నాయకులు మహిపాల్‌రెడ్డి, రాంచెంద్రరెడ్డి, మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్,రాంపూర్ మాజీ సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, బీరోల్ మాజీ ఉప సర్పంచు తలారీ రాజు, శ్రీకాంత్‌రెడ్డి, ఏసు, కోట్‌పల్లి యూత్ అధ్యక్షులు అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పఠనాశక్తిని పెంపొందించాలి

**-మండల విద్యాధికారి చంద్రప్ప**

**కోట్‌పల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పని చేస్తూ పఠన శక్తి పెంపొందించాలని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. బుధవారం నాడు బంట్వారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రాథమిక విద్యలో విద్యార్థులకు చదవడం, రాయడం ప్రాథమిక అంశాలు చదవడం వల్ల విద్యార్థులు తమ చూట్టు ఉన్న పరిసరాలను అర్థం చేసుకోగలుగుతారన్నారు. పిల్లల ప్రతి స్పందనలు, పదాల ఆధారంగా రాతాంశాలు అభ్యాసన పత్రాల రాత విషయాలు, వర్కుషిట్ ఆధారంగా ప్రాజెక్టు పని పాత పద్ధతి, లఘు పరీక్ష వారంతపు పరీక్ష అధారంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.


యాదవ గర్జన పోస్టర్‌ను అవిష్కరిస్తున్న దృశ్యం

## వచ్చే ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన టికెట్లు ఇవ్వాలి

**యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములుయాదవ్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాబోయే ఎన్నికల్లో యాదవులకు అన్ని పార్టీలు జనాభా ప్రాతిపదికన టికెట్లు ఇవ్వాలని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములుయాదవ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో హైదారాబాద్ ఇందిరాపార్కులో ఈ నెల 8న జరిగే యాదవ గర్జన పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులు 20 శాతం ఉన్నారని తెలిపారు. ప్రతి బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు యాదవుల సంక్షేమానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరాపార్కులో జరిగే యాదవ గర్జనకు యాదవ బంధువులు పాల్గొని విజయవంతం చేయాని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు వంశీమోహన్ యాదవ్, కడారి రాములుయాదవ్, సాయికుమార్‌యాదవ్, చంద్రశేఖర్‌యాదవ్, హరీష్‌యాదవ్, రాజుయాదవ్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు


మొక్కలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పర్యావరణానికి ప్రతి ఒక్కరూ దోహదపడేలా మొక్కలను నాటాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ప్రజలకు పిలుపునిచ్చారు. నాలుగోవార్డులో తొమ్మిదవ విడత హరితహారంలో భాగంగా బుధవారం మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ పర్యావరణ పరరక్షణవల్ల ఎంతో ఉపయోగం ఉంటుదని వివరించారు. చెట్ల పెంపకం వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తూ పొలాలను సాగుచేసుకోవచ్చని తెలిపారు. ఇంటిలోనే తడి పొడి చెత్తతో ఎరువును తయారు చేసుకుని చెట్లకు వినియోగించి ఏపుగా పెంచవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అయలేని అనితశ్రీనివాసరెడ్డి, కమిషనర్ రాజశేఖర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, హరితహారం సూపర్‌వైజర్ ప్రశాంత్, మెప్మా రిసోర్స్‌పర్సన్ శోభ, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికుల సమ్మెకు సిఐటియు సంఘీభావం


కార్మికుల సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తున్న సిఐటియు నేతలు

**మిరుదొడ్డి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వంగా విఫలమైందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె బుధవారంతో 28వ రోజుకూ చేరుకోవడంతో అయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారే తప్ప కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. జీవో నంబరు 60ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. కారోబార్, బిల్లు కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మద్దెల అంజయ్య, పంచాయతీ కార్మికులు మొయ్య సురేందర్,చంద్రయ్య, శ్యామల, పర్శరాములు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే


రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**బెజ్జంకి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మండల కేంద్రం నుంచి బేగంపేట గ్రామం వరకు రూ.9 కోట్లతో చేపట్టిన తారురోడ్ల పనులు ప్రారంభించగా ఆయన పార్టీ మండలఅధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామానికి అనుసంధానంగా రోడ్లను నిర్మిం చిన ఘనత బిఆర్ఎస్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల లక్ష్మణ్, చింతకింది శ్రీనివాస్‌గుప్తా, రాజయ్య, గుబిరే మల్లేశం, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**


స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగస్వామ్యం చేసే వివరాలను ఫోన్ ద్వారా తెలుసుకుంటున్న ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 2(ప్రభాతవార్త):** స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సిఎం క్యాంపు కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం చేపట్టగా ఇందులో ప్రతాప్‌రెడ్డి భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి పల్లెలో, ప్రతి పట్టణంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న అవార్డులలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సిఓ సరిత, ఆర్‌పి సంధ్య, లావణ్య, సుభద్ర, శ్వేత, బిఆర్ఎస్ నాయకులు గుంటుకు రాజు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య

**మిరుదొడ్డి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన పుల్లని పోచయ్య, పెండ్యాల నర్సింలు కుటుంబాలను డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు రూ.5 వేల చొప్పున అర్థిక సహాయం అందించారు. అయన వెంట ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్,వార్డు సభ్యులు దోమకొండ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ సూర్యచంద్రవర్మ**


గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేపట్టి 28రోజులు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని డీసీసీ ఓబిసిసెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్య చంద్రవర్మ అన్నారు. పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం తో 28వ రోజుకూ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్మికులు ఎంతో కష్టపడతారని తెలిపారు. పంచాయతీ కార్మికులచేత ప్రభుత్వం వెట్టి చాకిరి చేయి స్తుందన్నారు. పంచాయతీ కార్మికులను, సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఈఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కారోబార్, బిల్లు కలెక్టర్లను సహాయ గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. అలాగూ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.పంచాయతీ కార్మికుల సమస్యలను టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు నాయిని నర్సింహారెడ్డి, మిద్దె ప్రసాద్, రమేష్, అర్షద్ పాల్గొన్నారు.


108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

## ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్**

**కోహెడ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** కోహెడ మండల ప్రాథమిక అరోగ్య కేంద్రానికి నూతనంగా మంజూరైన 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ బుధవారం ప్రారంభించి మాట్లాడారు. కోహెడ మండలానికి అడగ్గానే రూ.30 లక్షల విలువగల అంబులెన్స్ వాహనాన్ని మంజూరు చేసిన ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకుఎ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి 15 కిలోమీటర్ల పరిధిలో అంబులెన్స్ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడు పాటుపడుతుందన్నారు. పేదలు ప్రభుత్వ అసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి, జడ్పీటిసి, సర్పంచ్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 5న జడ్పీ కార్యాలయం ఎదుట నిరసన


మాట్లాడుతున్న టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి

**కొండపాక, ఆగస్టు 2, ప్రభాతవార్త :** తొలిమెట్టు కార్యక్రమానికి హాజరయ్యే ఉపాధ్యాయులకు సరైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శిక్షణకు సరిపడే బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. జిపిఎఫ్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, జిపిఎఫ్ లోను, పార్ట్‌ఫైనల్స్‌కు దరఖాస్తు చేసుకున్న గతంలో మాదిరిగా నెలలోపే చెల్లింపులు జరగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జడ్పీజిపిఎఫ్ ఖాతాల్లో మిస్సింగ్ క్రిడిట్‌ఉన్న సుమారు రూ॥ వెయ్యి కోట్లను సరిచేసి ఉపాధ్యాయు ఖాతాల్లో జమ చేయలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న భూస్టర్ స్కీం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 5న జిల్లా పరిషత్ కార్యాలయం ముందు టిపిటిఎఫ్ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శోభరాణి, స్వరూప, రాణి, సృజన్, శ్రీనివాస్, మల్లేశం, రాకేష్, హరీష్, బుడిగ సురేందర్, కనకయ్య, కళా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షల రుణమాఫీ


మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు లింగరావు

**కొండపాక, ఆగస్టు 2, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ॥ 2 లక్షల రైతుల రుణమాఫీ చేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ వాసరి లింగరావు అన్నారు. బుధవారం వెలకట్ట క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు.యాసంగిలో వరి పంట అకాల వర్షాలకు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్ట పోయారన్నారు. పంట నష్టపోయిన రైతులకు రూ॥ 10 వేలు ఇచ్చి ఆర్థింగా అదుకుంటామని చెప్పిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పటివరకు నయాపైస ఇవ్వలేదని విమర్శించారు.ఇటీవల కురిసిన వర్షాలకు మారోసారి సాగుచేసిన రైతులు పంటలు నష్ట పోయారని వారికి వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం రైతులను ఆర్థికంగా అదుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సిద్దులు, భాను ప్రకాష్, సతీష్, పర్శరాములు, అంజయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు

**కొండపాక, ఆగస్టు 2, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి నుండి బొబ్బాయిపల్లి వరకు రోడ్డు గుంతలమయంగా మరింది. దీంతో ఆ దారిలో ప్రయాణిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయన్ని ఎన్‌ఆర్‌ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణ, సర్పంచ్ కొల శ్రీనివాస్, ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకు వివరించగా స్పందించి ఆర్‌అండ్‌బి ద్వారా రూ॥ 5.80 కోట్లు మంజూరు చేయించినందుకు మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ముర్రుపాలు బిడ్డల ఆరోగ్యానికి శ్రేయస్కరం : ఎంపిపి

**కొండపాక, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ముర్రు పాలు బిడ్డ ఆరోగ్యనికి ఎంతో శ్రేయస్కరమని ఎంపిపి ర్యాగల్ల సుగుణ అన్నారు. బుధవారం బందారంలోని 3వ అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టడం వల్ల తల్లిబిడ్డలు క్షేమంగా ఉంటారని బిడ్డలకు రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. తల్లి పాలల్లో ఎక్కువ పోషకాలు ఉంటాయన్నారు. పిల్లలు 6 నెలల వరకు తల్లిపాలు తప్పని సరిగా పట్టలని, 6 నెలల నుండి పాలతో పాటు అనుబంధ పోషకహారం ఇవ్వలన్నారు. 2 సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రజిత, గర్భిణీలు, బాలింతలు, ఎఎన్ఎం యాదమ్మ, అంగన్‌వాడి టీచర్ పాలడుగు రజిత, విఒ లీడర్లు, అశా వర్కర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతన్న ఎంపిపి సుగుణ


బిఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పుతున్న ప్రతాప్‌రెడ్డి

## బిఆర్ఎస్‌లో చేరికలు...

**జగదేవ్‌పూర్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన పలువురు దళిత కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం గజ్వేల్ సిఎం క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుర్రం సుధాకర్ ఆధ్వర్యంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మునిగడప ఎంపిటిసి, జిల్లా ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గుర్రం శ్రీను, మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ శ్రీహరి, మాజీ ఎంపిటిసి మమతభానులు పాల్గొన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో మల్లేశం, తుప్ప నాగరాజు, తుప్ప వెంకటేశం, కృష్ణమూర్తితో పాటు దళిత మహిళలు, యువకులు ఉన్నారు.

## నూతన ఎస్ఐకి సన్మానం


ఎస్ఐ చంద్రమోహన్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన చంద్రమోహన్‌ను బుధవారం మునిగడప గ్రామ సర్పంచ్ బాల్‌లక్ష్మి ఐలయ్య, ఉపసర్పంచ్ కుక్కల లావణ్యమల్లేశం, బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మామిండ్ల శ్రీశైలంలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా వట్టిపల్లి గ్రామానికి చెందిన ఆర్థిక చేయూత ఫౌండేషన్ ప్రతినిధులు ఎస్ఐ చంద్రమోహన్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి, రమేష్, నరేష్, అశోక్, దినేష్, అబ్బాస్, యాదగిరి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


జిపిపి డిపోలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసినందుకు గానూ హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. డిపో మేనేజర్ సురేఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్, చైర్మన్ బాజిరెడ్డి, గోవర్ధన్, వెల్ఫేర్ బోర్డు మెంబర్ పి.వెంకటయ్య, మంజుల, రాణి, ఎస్‌టిఐ కనకలక్ష్మి, డిపో ఎడిసిలు, గ్యారేజ్ సిబ్బంది, డిపో డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తాం : ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సహకారంతో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని 18 ఏళ్ల నుంచి 35 ఏళ్లవరకు డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించే కార్యక్రమం చేపట్టారు. గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో బుధవారం 250 మందికి డ్రైవింగ్ లైసెన్స్ కోసం బుక్ చేసిన పత్రాలను వంటేరు ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 12 వేల దరఖాస్తులు లైసెన్స్ కోసం వచ్చాయన్నారు. 2 వేల మందికి లర్నింగ్ లైసెన్స్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పాండుగౌడ్, జడ్పీటిసి ఎంబరి మంగమ్మ రామచంద్రం, బిఆర్ఎస్ నాయకులు గుంటూకు రాజు, సందీప్‌రెడ్డి, అహ్మద్,జంగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కార్యవర్గం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు వంశీ మోహన్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కదారి చంద్రం యాదవ్,రాష్ట్ర కార్యదర్శి పిండి రాజు యాదవ్‌ల అధ్వర్యంలో బుధవారం యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీని నియమించారు. జిల్లా అధ్యక్షులుగా రాగుల వెంకటేశం యాదవ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా గొర్రె హరీష్ యాదవ్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాగుల వెంకటేశం యాదవ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గొర్రె హరీష్ యాదవ్‌లను సత్కరించారు. అనంతరం యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ ఈనెల 8న హైదారాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించే యాదవ గర్జన సభకు యాదవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సాయి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, బైరి రాములు యాదవ్,గొర్రె సురేష్ యాదవ్,గొర్రె ప్రవీణ్ యాదవ్, బండి అజయ్ యాదవ్, బాగు నరేష్ యాదవ్, కనకరాజు యాదవ్, క్రాంతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బత్తుల శంకర్‌బాబు

## రేణుకాఎల్లమ్మ చెరువు మత్తడిని చెత్తాచెదారంగా మార్చొద్దు

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు**

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 2,ప్రభాతవార్త :** శ్రీరేణుకా ఎల్లమ్మ చెరువు మత్తడిని చెత్తాచెదారం పోగుచేసి ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీయవద్దని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు అన్నారు. బుధవారం ఆయన మత్తడి స్థలంలో మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు అలుగు పారిన ఎల్లమ్మచెరువు మత్తడి స్థలంలో మున్సిపాలిటీ చెత్తాచెదారాన్ని పడేసి డంపింగ్ యార్డుగా వినియోగించుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటోందన్నారు. ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. అయినా ఇదేమీ పట్టనట్లుగా మున్సిపల్ పాలకవర్గం వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. కాగా మున్సిపల్ పాలకవర్గానికి చెత్త విషయంలోనూ పర్యావరణ విషయంలోనూ అవార్డులు వచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటూ ఇలాంటి చెత్త పనులకు చేదోడుగా నిలవడం ఆశ్చర్యకరమని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గంతోపాటు అధికారులు చెత్త విషయంలో సరైన నిర్ణయం తీసుకుని ప్రజల ఆరోగ్యాలకు భద్రత కల్పించేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే మత్తడి సమీపంలో చెత్త పారేస్తున్న విషయంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ దృష్టిసారించి ఈ స్థలాన్ని అభివృద్ధి జరిగేలా చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలతో బజెపి పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గాదాసు రాంప్రసాద్, కోశాధి కారి ఇటిక్యాల కుమారస్వామి, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ ఉన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్కు పంపిణీ

**మర్కుక్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాల, యూసుఫ్‌ఖాన్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం కృషి ఫౌండేషన్ అమరసింహ సౌజన్యంతో సుమారు 200 మంది విద్యార్థినీ విద్యార్థులకు నోటుబుక్స్‌తో పాటు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కృషి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటుబుక్స్ అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం దాత అమరసింహకు పాఠశాల బృందం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్య, ఎస్ఎంసి చైర్మన్ బాబు, వార్డు సభ్యులు పర్శరాములు, ఉపాధ్యాయులు శ్రీశైలం, కుమార్, యూసుఫ్‌ఖాన్‌పల్లి ప్రధానోపాధ్యాయురాలు రేణుక, యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీగా ఎన్నుకున్న సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఎరుకల సంఘం ఆధ్వర్యంలో బుధవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ కూరాకుల శ్రీను, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి, సోషల్ మీడియా ప్రెసిడెంట్ శివ, గజ్వేల్ ఎస్టీసెల్ అధ్యక్షుడు వెంకటసాయి, మండల అధ్యక్షుడు గాలయ్య, ప్రధాన కార్యదర్శి మల్లేశం, కుతడి రాజు, మధు, నర్సింలు, వెంకట్, వాల్మీకి, వెంకట్, సతీష్ పాల్గొన్నారు.

## పత్తిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : ఏడిఎ


పత్తి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అధిక వర్షాల వల్ల పత్తి పంటలో నిలిచిన నీటిని త్వరగా బయటకు పంపి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని చేర్యాల డివిజన్ ఏడిఎ రాధిక సూచించారు. బుధవారం మండలంలో పత్తి పంటను పరిశీలించి మాట్లాడారు. 1 ఎకరాకు 25 కిలలో యూరియా 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు ఐదునుంచి ఏడు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలన్నారు. నల్లరేగడి నేలల్లో అంతర సేద్యం వీలుకాకపోతే 20 నుంచి 25 రోజుల దశలో క్విజ్లోఫాప్ ఇథైల్ 400 మిల్లీమీటర్లు+పైరీతయోబాకు సోడియం 250 మి.లీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అధిక తేమ వలన పత్తిలో వేరు గుళ్ల తెలుగు ఆశించే అవకాశం ఉంటుందన్నారు. నివారణ కోసం కాపర్ అక్సిక్లోరైడ్ మూడు గ్రాములు లేదా కార్బెండజం ఒక గ్రామం లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

## టి.ముదిరాజ్ మహాసభల జిల్లా కార్యదర్శిగా వెల్పుల స్వామి

**తొగుట, ఆగస్టు 2, ప్రభాతవార్త :** తెలంగాణ ముదిరాజ్ మహాసభకల సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని ఎల్లారెడ్డిపేట ఎంపిటిసి వెల్పుల స్వామి ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ముదిరాజ్ బుధవారం నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి స్వామి మాట్లాడుతూ జాతిని ఐక్యంచేస్తూ ముదిరాజ్ అభ్యున్నతికి పురోగతికి కృషి చేస్తానని తనపై నమ్మకంతో పదవి కట్టపెట్టిన రాష్ట్ర అధ్యక్షుడికి, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు ఉల్లెంగల సాయికుమార్, నాయకులు మెట్టు స్వామి, రమేష్, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


నియామకం పత్రాన్ని అందిస్తున్న శాసనమండలి డిప్యూటి చైర్మన్ ప్రకాష్

## ఉద్యోగం లేదని యువకుడి అత్మహత్య

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), అగస్టు 2, ప్రభాతవార్త :** ఉద్యోగం లేదని జీవితంపై విరక్తితో యువకుడు అత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలపరిధిలోని విఠాలాపూర్‌లో మంగళవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటలక్ష్మి లక్ష్మారెడ్డిల కుమారుడు ఎడ్ల ఉపేందర్‌రెడ్డి(25) వ్యవసాయ బావిలో దూకి అత్మహత్య చేసుకున్నాడు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రాకపోవడంతో జీవితంపై విరక్తిచెంది అత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. తోటి స్నేహితులు ఉద్యోగాలు చేస్తుండడంతో తనకు ఉద్యోగం లేదని యువకుడు అత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. బాధితల ఫిర్యాదు మేరకు ఎస్ఐ సుభాష్‌గౌడ్ కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.



రాజారాం తండాలో మొక్కలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## రాజారాం తండాలో మొక్కల పంపిణీ

కంగ్టి, ఆగస్టు 2, ప్రభాతవార్త: హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటుకునేందుకు బుధవారం మండలంలోని రాజారాం తండాలో ప్రజలకు మొక్కలను పంపిణి చేశారు. మొక్కలు అందుకున్న వారు తమ ఇంటి పరిసరాల్లో నాటుకుని అవి చెట్లుగా పెరిగే వరకు సంరక్షించుకోవాలని గ్రామ సర్పంచ్ పల్లవి పరశురాం పేర్కొన్నారు. మొక్కల పంఎపకంతో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజు, నాయకులు మణిరాం, రవీందర్, రాంకిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన చక్రియల్ నాయకులు



ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు

చౌటకూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండలంలోని చక్రియల గ్రామానికి చెందిన ఆయా పార్టీలకు చెందిన యువకులు బుధవారం అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ కేంద్రమైన అందోల్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన యువకులను ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా స్వాగతం పలికారు.

## సన్మానం అందుకున్న ఉపాధ్యాయురాలు సత్యవాణి



రాష్ట్ర స్థాయి మేళాకు వెళ్లిన సత్యవాణిని సన్మానిస్తున్న దృశ్యం

మునిపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త: ఎఫ్ఎల్ఎన్ తెలుగు శిక్షణలో టిఎల్ఎం మేళాలో పాల్గొనేందుకు మండలం నుంచి రాష్ట్ర స్థాయికి వెళ్లిన ఉపాధ్యాయిని సత్యవాణిని మండల ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. మండలం నుంచి రాష్ట్ర స్థాయి వెళ్లడంతో మండల కీర్తి రాష్ట్ర స్థాయికి చేరిందని, మండల కీర్తిని రాష్ట్ర స్థాయి తీసుకుకోవడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు సత్యవాణిని అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.
ఫోటో-5 రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

## 129వ రోజులకు చేరిన రెవెన్యూ దీక్షలు




రిలే నిరాహార దీక్షలు చేస్తున్న దృశ్యం

రామాయంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త: రామాయంపేట పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 129వ రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ లేని కారణంగానే రామాయంపేట అబివృద్ధికి దూరం అవుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడితే మౌళిక వసతులైన బస్‌డిపో, డిగ్రి కళాశాల, విద్యాలయాలకు నూతన భవనాలు వస్తాయని, అలాగే మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలు రెవెన్యూ డివిజన్ కార్యాలయం, డిఎస్పీ కార్యాలయం, సబ్‌కోర్టు, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, పంచాయతీ రాజ్ కార్యాలయాలు వస్తాయన్నారు. ప్రజల రాకపోకలు పెరిగి వాణిజ్య వ్యాపారం పెరుగుతుందన్నారు. అప్పుడు ప్రవేటు సెక్టార్ పరిశ్రమలు, ఇతరత్రా వాణిజ్య సౌకర్యాలు పెరిగి రామాయంపేట అబివృద్ధిలోకి దూసుకుపోతుందన్నారు. కాబట్టి ఇప్పటికైన రామాయంపేట పట్టణ ప్రజల కోరిక మేరకు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



నర్సాపూర్ ఆర్టీసి బస్ డిపోలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

నర్సాపూర్, ఆగస్టు 2.ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు బుదవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసి బస్ డిపోలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆర్టీసి ఉద్యోగులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నూతనంగా వచ్చిన 102 వాహనాలను జెండా ఊపి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి,డిప్యూటి డిఎంఅండ్ హెచ్ ఓ విజయనిర్మల, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్,మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, బిఆర్ఎస్ నాయకులు హబీబ్‌ఖాన్, నాగేశ్, కృపాచారి, జగదీశ్, నాగరాజుగౌడ్, ఇబ్రాహీం, రాకేశ్‌గౌడ్, సర్పంచ్‌లు జితేంద ర్‌రెడ్డి, సేనాధిపతి, శివకుమార్,సురేశ్, రవి ఆర్టీసి సిబ్బంది లక్ష్మణ్, నరెందర్, శ్యామ్ సుందర్‌గౌడ్,శకయ్య, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

### రైతులకు లాభాలను పెంచుకోవడంలో సహాయపడుతున్న గోద్రెజ్ ఆగ్రోవెట్ పీవైఎన్ఏ

క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ కంపెనీ పీవైఎన్ఏ బ్రాండ్ ఉత్పత్తులు పత్తి రైతులకు ఎకరాకు అయ్యే సాగు ఖర్చును గణనీయంగా తగ్గించడంలో సహాయపడుతాయని పేర్కొంది. ఈ సందర్భంగా జీఏవీఎల్ క్రాంప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్ కే మాట్లాడుతూ జీఏవీఎల్ వద్ద తాము పర్యావరణ అనుకూల పత్తిఉత్పత్తి పద్ధతులను ప్రోత్సహిస్తూ వ్యవసాయ ఉత్పాదకత లాభదాయకతను మెరుగు పరచడానికి కట్టుబడి ఉన్నామన్నారు.





తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

# తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ

పాపన్నపేట, ఆగస్టు2, ప్రభాతవార్త: తొలిమెట్టు శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల నోడల్ అధికారి అంజాగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు మండలంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో శికణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి అంజాగౌడ్ మాట్లాడుతూ బుధవారం నుంచి ప్రారంభమైన శిక్షణా తరగతులు 6 రోజుల పాటు కొనసాగుతాయన్నారు. తెలుగు, గణితం, ఆంగ్లపై రెండేసి రోజులు శిక్షణ ఇస్తారన్నారు. ఉపాధ్యాయులకు 5 తరగతుల బోధనా అభ్యసన ప్రణాళికలపై వివరించి అభ్యాస పుస్తకాలను పంపిణి చేశామన్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హరిసింగ్ మాట్లాడుతూ శిక్షణతో ఉపాధ్యాయులకు మేళుకువలు అలవడుతాయన్నారు. విద్యార్థులలో అభ్యసన స్థాయిని పెంచేందుకు తొలిమెట్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హరిసింగ్ రాథోడ్, ప్రతాప్‌రెడ్డి, నవీన్‌కుమార్, రిసోర్స్ పర్సన్లు రవీందర్‌రెడ్డి, దుర్గ రాములు, ప్రవీణ్, స్వామి, విక్రాంత్, సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు వెంకట్‌రాంరెడ్డి, మెగ్యా,చంద్రయ్య, ఎల్లం సిద్దయ్య, కిషన్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తొలిమెట్టు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంఇవో క్రిష్ణ

### మునిపల్లిలో..

మునిపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామా ల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. మండల కేంద్రమైన మునిపల్లిలోని ఆదర్శ పాఠశాలలో ప్రారంభమైన శిక్షణా తరగతులు 6 రోజులు కొనసాగుతాయని, తెలుగు, గణితం,ఆంగ్లంపై రెండేసి రోజులు శిక్షణ ఇస్తారని నోడల్ అధికారి కిష్టయ్య పేర్కొన్నారు. విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు తొలిమెట్టు ఉపయోగపడుతుందన్నారు. గత ఏడాది తొలిమెట్టు కార్యక్రమం అమలులో మండలం రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం ఆనందంగా ఉందని, ఇది ఉపాధ్యాయులు విజయమని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి కృష్ణయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, సుధాకర్, ఆరిఫ్, ఆర్‌పిలు సాయిలు, అనురాధ, మల్లేశం, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

### అందోలు మండల కేంద్రంలో..

జోగిపేట, ఆగస్టు2 ,ప్రభాతవార్త: విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభతరంగా బోధించేందుకే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు తొలిమెట్టు కార్యక్రమం అమలు చేస్తున్నారని అందోలు మండల విద్యాధికారి క్రిష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచే ఈ కార్యక్రమాన్ని తీసుకురావటం జరిగిందని, దీనివల్ల మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. మండలంలో ఈ నెల 8వరకు శిక్షణ తరగతులు కొనసాగుతాయన్నారు. మండలానికి ఆరు మంది రిసోర్స్‌పర్సన్లు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సంగప్ప, ఆర్పీలు రాజ్‌కుమార్, వీరేశం, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

### కంగ్టిలో..

కంగ్టి, ఆగస్టు 2, ప్రభాతవార్త: తొలిమెట్టుపై మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించినట్లు ఎంఈఓ శంకర్ తెలిపారు. 6 రోజుల పాటు కొనసాగే శిక్షణ కార్యక్ర మంలో తెలుగు, గణితం, ఆంగ్లంపై రెండేసి రోజులు శిక్షణ అందిస్తామన్నారు. విద్యార్థులకు ఏ రకంగా పాఠ్య పుస్తకాలను, వర్క్ బుక్‌లను వినియోగించి విద్యా బోధన చేయాలని అనే అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ఉపాధ్యాయులు కనీసం నాలుగు సామర్థ్యాలను విద్యార్థులు సాధించే విధంగా కృషి చేయాలని, సమయ పాలన విధిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రహీమ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్, విఠల్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిఫాయత్ అలీ ఆర్‌పిలు కిషన్, అశోక్, మురళీక్రిష్ణ, సుందర్ రాజ్, ఫెరోజ్ అలీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

## జాగ్రత్తలు పాటిద్దాం-కంటి కలకలు దూరంగా ఉందాం



చౌటకూరులో కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ హరిహరన్

చౌటకూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: జాగ్రత్తలు పాటిస్తూ కండ్ల కలక అంటు వ్యాధికి దూరంగా ఉండాల్సిఅవసరం ప్రతి ఒక్కరిపై ఉందని కండ్ల డాక్టర్ హరిహరన్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చౌటకూరులో ప్రజలకు కండ్ల పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిహరన్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసినందున అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయని, అందులో ప్రధానంగా కండ్ల కలక వ్యాధి పట్ల ప్రజలు అతిజాగ్రత్తగా ఉండాలన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నిత్యం ఓ గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు ప్రజలకు కండ్ల పరీక్షలు చేస్తున్నామన్నారు. శుభ్రత, పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చాన్నారు. కండ్ల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధికి గురైన వారు, వ్యాధి గ్రస్తులు కుటుంబ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఉన్నారు.

## మంత్రిపై మాటజారితే మర్యాదగా ఉండదు

-జంగం గోపికి బిఆర్ఎస్ నేత బండి మోహన్ హెచ్చరిక



విలేఖరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

జహీరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త: రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పెరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ఆర్థిక, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుని విమర్శించే స్థాయి జంగం గోపిది కాదని, మరో మారు మంత్రిపై నోరు జారితే మర్యాదగా ఉండదని బిఆర్ఎస్ నాయకులు బండి మోహన్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి బండి మోహన్ మాట్లాడుతూ జంగం గోపిని ఏ రాజకీయ పార్టీ సైతం అక్కున చేర్చుకున్న దాఖలాలు లేవని వ్యంగంగా పేర్కొన్నారు. జహీరాబాద్ ప్రాంత ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని జంగం గోపిని నిలదీశారు. ఎన్నికల సమయాల్లో రోడ్లమీదికి వచ్చే జంగం గోపికి జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి మంత్రి హరీష్‌రావు కోట్లాది రూపాయలు మంజూరు చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. మంత్రి హరీష్‌రావుపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో కోహీర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, పీచెరాగడి సర్పంచ్ జె రవి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు వై శివప్ప, నాయకులు, ప్రజాప్రతినిధులు అనిత సంపత్, ఇజ్రాయిల్ బాబి, చరణ్, ఎం డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

దుబ్బాక, ఆగస్టు 2, ప్రభాతవార్త: మహిళలు స్వశక్తితో ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్న సంకల్పంతో దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో డా. బాబు జగ్జీవన్ రావు సంఘం లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని వార్డు కౌన్సిలర్ ఆస సులోచన స్వామి తో కలిసి ప్రారంభించారు. కుట్టు మిషన్‌తో పాటు మగ్గం వర్క్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ మహిళా నాయకురాలు లత, శ్రీనివాస్, లచ్చన్న, స్వామి పలువురు పాల్గొన్నారు.

### అల్కోబాండ్ ప్రారంభించిన 3ఏ కాపోజిట్స్

గ్లోబల్ ఇన్నోవేటర్ హైక్వాలిటీ అల్యూమినియం కాంపోజిట్ మెటీరియల్స్ తయారీదారు, స్విస్ అగ్రగామి సంస్థ అయిన 3ఏకాంపోజిట్స్ ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ అల్కోబాండ్ తన ప్రీమియర్ పోర్ట్‌ఫోలియోను విస్తరించడానికి ప్రత్యేక క్లాసిక్‌రంగులు సర్ఫేసెస్‌ను ప్రారంభించింది.



సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న కార్పోరేటర్

## మల్లికార్జున్ నగర్‌లో సిసి రోడ్డుకు శ్రీకారం

రామచంద్రాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో 50 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు పనుల నిర్మాణానికి బుధవారం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజా కార్య క్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ ఇటీవల వేసిన అండర్ గ్రౌడ్ డ్రైనేజీ పైప్‌లైన్ పను లతో రోడ్డు మొత్తం తెగిపోయిందని, కాలనీ వాసులు పడుతున్న కష్టాలను పరిష్క రించేందుకు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిం చుకున్న ట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటిస్తూ ప్రజలకు సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు, సిసి రోడ్లు కావాలని ప్రజలు వేడుకున్నట్లు ఆమె తెలిపారు. కాలనీలో కావాల్సిన అభివృద్ధి పనులపై త్వరలోనే జలమండలి అధికారులతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని హామి చేసినట్లు పేర్కన్నారు. కాలనీ అసోసియేషన్ వాసులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం



నర్సాపూర్‌లో కుల సంఘాల కమ్యూనిటీ భవన నిర్మాణాలకు మ్యాప్ చూస్తూ స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

నర్సాపూర్, ఆగస్టు 2.ప్రభాతవార్త: అన్నివర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని అదేవిదంగా కుల సంఘాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుదవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని 731 సర్వే నెంబర్ భూమిలో నర్సాపూర్ నియోజకవర్గ స్థాయి కుల సంఘాల కమ్యూనిటి భవన నిర్మాణాలకు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద న్‌రెడ్డి మాట్లాడుతూ అన్నికుల సంఘాలకు నర్సాపూర్‌లో కమ్యూనిటి భవనాలను నిర్మించడం జరుగుతుం దని అన్నారు.అదేవిదంగా ఇండోర్ స్టేడియంతో పాటు ప్రెస్ క్లబ్ బవనం నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు.అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే దన్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆర్డీఓ శ్రీనివాసులు, తహాశీల్దార్ ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్,మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్,మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్, బిఆర్ఎస్ నాయకులు హబీబ్‌ఖాన్, నాగేశ్, కృపాచారి, జగదీశ్, నాగరాజుగౌడ్, ఇబ్రాహీం, రాకేశ్‌గౌడ్, సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, సేనాధిపతి, శివకుమార్,సురేశ్, రవి పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయాలి

దుబ్బాక, ఆగస్టు 2, ప్రభాతవార్త: దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని 18వ వార్డులో చైర్ పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. మొక్కల్ని నాటడంతో పాటు వాటి పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మున్సిపల్ పాతూరి గణేష్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేసిన చైర్ పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి



జోగిపేటలో 16వ వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్

## అందోలు-జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్లు: ఎమ్మెల్యే

జోగిపేట,ఆగస్టు2,ప్రభాతవార్త: అందోలు-జోగిపేట మున్సి పాలిటీ అభివృద్ధికి రూ25కోట్లు మంజూరయ్యాయని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అన్నారు. బుధవారంనాడు జోగిపేటలోని 16వ వార్డులో 50లక్షల రూపాయలతో నిర్మాణం చేస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులకోసం ఈ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో ఆయా వార్డులలో అవసరమైన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, కమీనర్ తిరుపతి, వైస్‌చైర్మెన ప్రవీన,వార్డు కౌన్సిలర్ పడిగె సుమిత్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పుష్టికి బిస్కెట్లు పంపిణీ



విద్యార్థులకు పౌష్టికాహారం బిస్కెట్లను అందిస్తున్న దృశ్యం

రామాయంపేట,ఆగస్టు 2, ప్రభాతవార్త: పట్టణ కేంద్రమైన రామాయంపేటలో బుధవారం వివేకానంద ఆవాసంలో రామాయంపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దేమే యాదగిరి చేతుల మిదుగా విద్యార్థులకు పౌష్టికాహారం లోపం లేకుండా ఉండటానికి బిస్కెట్లను పంపిణి చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోషణ మంచిగా ఉంటే బలంగా,ధృడంగా ఉంటారని, విద్యను బాగా అభ్యసిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వంగరి కైలాసం కార్యదర్శి ఆవాసం, ఇంచార్జి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## చౌటకూరులో దోమల మందు పిచికారి



దోమల మందు పిచికారి చేస్తున్న సిబ్బంది

చౌటకూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులో బుధవారం దోమల మందును పిచికారి చేయించారు. గ్రామంలో దోమల బెడద అధికం కావడం ప్రజలు దోమలతో పరేషాన్ అవతుండటంతో గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో దోమల మందును పిచికారి చేయించామన్నారు. గ్రామస్థులు తమ ఇంఇ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇండ్లలోని చెత్తాచెదారాన్ని రోడ్లపై పారేయకుండా ఉదయం ఇంటి ముందుకు వచ్చే ట్రాక్టర్‌లో వేయాలని వివరించారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యం తమ ఆదీనంలో ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సందీప్‌గౌడ్, వార్డు సభ్యులు కైసర్, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## చేతి పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

ఝరాసంగం, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలోని ఎస్‌సి బాలుర వసతి గృహంలో బుధవారం ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఝరాసంగం ప్రాథిమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రమ్య విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. ప్రతి ఒక్కరు తమ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## పాపన్నపేట ఎస్ఐగా మహిపాల్‌రెడ్డి

పాపన్నపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త: పాపన్నపేట పోఉలీసు ఠాణా ఎస్ఐగా మహిపాల్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన విజయ్‌కుమార్ ములుగు మండలానికి బదిలీపై వెళ్లారు. సిద్దిపేట ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు నిర్వహించిన మహిపాల్‌రెడ్డిని పాపన్నపేటకు బదిలీ చేయగా బుధవారం ఠాణాకు చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

## ఓపెన్ స్కూల్ చదువు మానేసిన వారికి వరం




నర్సాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ బాయ్స్ పాఠశాలలలో ఓపెన్ స్కూల్ గోడ పత్రికను ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

నర్సాపూర్, ఆగస్టు 2.ప్రభాతవార్త: చదువు మధ్యలో మానేసిన వారికి ఈ ఓపెన్ స్కూల్ ఒక వరమని జిల్లా కోఆర్డినేటర్ వెంకట్ స్వామి పేర్కొన్నారు.బుదవారం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో బాగంగా జడ్‌పి హెచ్‌ఎస్ బాయ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ విఠల్,అసిస్టెంట్ కోఆర్డి నేటర్ వెంకట్‌రెడ్డి ఉపాధ్యాయ బృందం కలిసి ఓపెన్ స్కూల్ గోడ పత్రికను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వివిద కారణాల వల్ల బాల్యంలో చదువుకు దూరమైన వారు ఎందరోఉన్నారన్నారు ఉద్యోగాలు చేసుకుంటు కొందరు, సంసార భాధ్యతలకు పరిమితమైన వారికి ,గృహిణిలకు ఈ సార్వత్రిక విధ్య మంచి అవకాశంగా నిలుస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేటా పదవ తరగతి, ఇంటర్మీడియెట్ విధ్యలో ప్రవేశాలు కల్పిసుందని అన్నారు.ఇందులో బాగంగా తెలంగాణ సార్వత్రిక విధ్యా పీఠం2023, 2024 సంవత్సరానికి గాను ఈ నెల 10 తేదీ చివరి తేదీ అని ఓపెన్ స్కూల్ లో చదువు కోదలిచిన వారు ఆన్‌లైన్‌లో దరకాస్తులు చేసుకోవచ్చని సూచించారు.